క్లుప్తంగా

జంబూద్వీపంగా పేరు పెట్టాలి

చంద్రుగొండ: దేశంలో అనాదిగా జాంబవులు జీవనం సాగిస్తున్నారని, వారి పేరునే భారతదేశానికి జంబూద్వీపం అని పేరు పెట్టాలని ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి చాపలమడుగు వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. స్థానిక ప్రధాన సెంటర్‌లోని అంబేడ్కర్ విగ్రహం వద్ద బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రజా సమస్యలను గాలికొదిలేసి దేశం పేరు మార్పు కోసం కుట్రలు పన్నుతోందని విమర్శించారు. ఎంఆర్‌పీఎస్ మండల నాయకులు నారపోగు మధు, ఇనగంటి తాతారావు, బి.ముత్యం, గురువయ్య, మిరియాల నాగులు, బేతి సోమయ్య, నారపోగు రాములు పాల్గొన్నారు.

సీపీఎం నిరసన

అశ్వారావుపేటరూరల్: సీపీఎం ఆధ్వర్యంలో బుధవారం అశ్వారావుపేటలో నిరసన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలు, అధిక ధరలు, ఉపాధి కుదింపుకు వ్యతిరేకంగా పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ జిల్లా నాయకులు కొక్కెరపాటి పుల్లయ్య మాట్లాడారు. నాయకులు బి.చిరంజీవి, ముళ్లగిరి గంగరాజు, టి.జగన్నాథం, మడకం గోవిందు, తగరం నిర్మల, జగదాంబ పాల్గొన్నారు.

నల్ల బ్యాడ్జీలతో పంచాయతీ కార్మికులు

దమ్మపేట: మండలంలోని గ్రామ పంచాయతీ కార్మికులు తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ నల్లబ్యాడ్జీలతో మంగళవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. కార్మికులు పెంకే ప్రభాకర్, బసవయ్య, చెన్నారావు, రాంబాబు, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయురాలికి సన్మానం

భద్రాచలంటౌన్: రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును అందుకున్న పట్టణంలోని సుభాష్ నగర్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉషారాణిని అబ్దుల్ కలాం ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా శాలువతో సన్మానించారు. ఫౌండేషన్ ఆర్గనైజర్ షేక్ మస్తాన్ మాట్లాడారు. కార్యక్రమంలో ఖలీల్, ఉస్మాన్, అలీ, మైదిన్, వెంకట్, కుమార్, ఇమాన్ పాల్గొన్నారు.

వినతుల పర్వం

దమ్మపేట: ఎస్సీ వర్గీకరణ బిల్లు కోసం కేంద్రంపై ఒత్తిడి చేయాలని కోరుతూ స్థానిక ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావుకు మంగళవారం మండలంలోని తాటిసుబ్బన్నగూడెం నివాసంలో ఎమ్మార్పీఎస్ నేతలు వినతిపత్రం అందజేశారు. కాంట్రాక్టు ఉద్యోగాలను క్రమబద్ధీకరించి, ఉద్యోగ భద్రత కల్పించాలని సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఉద్యోగులు వినతిపత్రం అందజేశారు. సీఆర్‌పీలు, ఐఈఆర్‌పీలు, ఎమార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు.

మణుగూరురూరల్: టీఎస్‌ఆర్టీసీ నూతన ఆర్టీసీ డ్రైవర్ నియామకాల్లో హైర్‌బస్ డ్రైవర్లకు తొలి ప్రాధాన్యత కల్పించాలని కోరుతూ.. ఇష్టూ ఆధ్వర్యంలో మణుగూరు డిపో మేనేజర్ స్వామికి బుధవారం వినతిపత్రం అందజేశారు. సంఘం గౌరవ అధ్యక్షుడు ఎం.నాగేశ్వరరావు మాట్లాడారు. అధ్యక్షుడు పెరుగు కుమార్, ఆర్గనైజింగ్ కార్యదర్శి ఎం.సంతోష్‌కుమార్, మల్లేష్, కుమారస్వామి, నరేష్, కృష్ణ, శేషకుమార్, శివాజీ, అన్వేష్, బాలు పాల్గొన్నారు.

మణుగూరు మున్సిపాలిటీలో పని చేస్తున్న ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను, సిబ్బందిని క్రమబద్ధీకరించాలని కోరుతూ బుధవారం మున్సిపల్ కమిషనర్ ఉమామహేశ్వరరావుకు వినతిపత్రం అందజేశారు. అవుట్ సోర్సింగ్ సిబ్బంది ఎం.అనిల్‌కుమార్, పి.శ్రీనివాస్, కోటేశ్వరరావు, రమేష్, ఎస్.విజయ్‌కుమార్, బి.కేశవరాజు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రచారం

మణుగూరురూరల్: కాంగ్రెస్ నియోజకవర్గ నాయకుడు, పినపాక మాజీ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆధ్వరయంలో బుధవారం మణుగూరు మున్సిపాలిటీలోని మేదరబస్తీ, కాళిమాత ఏరియా ప్రాంతాల్లో ఆయన విస్తృతంగా పర్యటించి వరంగల్, హైదరాబాద్, చేవెళ్ల ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్లపై ప్రచారం నిర్వహించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య, మణుగూరు వైస్ఎంపీపీ కరివేద వెంకటేశ్వరరావు, ఉపసర్పంచ్‌లు వెంకట్రావు గౌడ్, కనకయ్య, బాజీ, తరుణ్‌రెడి పాల్గొన్నారు.

టీచర్ మృతి విషాదకరం

గుండాల: సూర్యాపేట జిల్లా, పెన్ పహాడ్ మండలం సింగిరెడ్డిపాలెం ప్రాథమిక పాఠశాల హెడ్‌మాస్టర్ కవిత రోడ్డు ప్రమాదంలో మరణించడం బాధాకరమని టీపీటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు జోగ రాంబాబు, మండల అధ్యక్ష కార్యదర్శులు చాట్ల శ్రీనివాసరావు , ప్రేమ్‌సింగ్‌లు అన్నారు. బుధవారం ఆళ్లపల్లిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. సెలవులు రద్దవుడంతో లింగయ్య, కవిత ఉపాధ్యాయ దంపతులు హడావుడిగా పాఠశాలకు వెళ్తూ రోడ్డు ప్రమాదానికి గురయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు.

వర్గీకరణ జోలికొస్తే ఊరుకోం

భద్రాచలంటౌన్: ఎస్సీ వర్గీకరణ జోలికి వస్తే ఊరుకునేదితేదని మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు దాసరి శేఖర్ అన్నారు. పట్టణంలోని అంబేడ్కర్ సెంటర్‌లో బుధవారం జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఉండేటి రవి, చినిగిరి చిట్టిబాబు, రాజకుమార్, దాసు పాల్గొన్నారు.

ఘనంగా పోషకాహార వారోత్సవాలు

- ఐసీడీఎస్ ఆధ్వర్యంలో సామూహిక సీమంతాలు, అన్నప్రాసనలు
- ఆరోగ్య పరిరక్షణపై లబ్ధిదారులకు అవగాహన



అశ్వారావుపేటరూరల్: నారాయణపురంలో గర్భిణికి సీమంతం చేస్తున్న జెడ్పీటీసీ వరలక్ష్మి



భద్రాచలంటౌన్: అవగాహన కల్పిస్తున్న ఐసీడీఎస్ అధికారులు

ములకలపల్లి: ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పోషకాహార వారోత్సవాలను బుధవారం ఘనంగా నిర్వహించారు. మూకమామిడి, పాగళ్లపల్లి అంగన్‌వాడీ కేంద్రాల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సీడీపీఓ జ్యోతి పాల్గొని మాట్లాడుతూ.. పోషకాహార అవశ్యకతను వివరించారు. సామూహిక సీమంతాలు చేశారు. స్థానిక సర్పంచ్ ఒగ్గెల రమణ, సూపర్‌వైజర్లు సామ్రాజ్యం, మాధవి. అంన్‌వాడీ టీచర్లు గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు.

అశ్వారావుపేటరూరల్: పోషకాలు అధికంగా ఉండే ఆహారాన్ని క్రమం తప్పకుండా తప్పనిసరిగా తీసుకోవాలని జెడ్పీటీసీ సభ్యురాలు చిన్నంశెట్టి వరలక్ష్మి సూచించారు. మండలంలోని నారాయణపురం సెక్టార్ ఆధ్వర్యంలో గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో బుధవారం పోషకాహార వారోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. అనంతరం గర్భిణులకు సీమంతాలు చేసి, చిన్నారులకు అన్నప్రాసన చేయించారు. కార్యక్రమంలో సర్పంచ్ కంగాల పరమేష్, కార్యదర్శి మహేశ్వరి, సూపర్‌వైజర్ పద్మావతి, అంగన్‌వాడీ టీచర్లు లక్ష్మి, నాగమణి, సావిత్రి, బి.రాధ, బి.రాణి, ఎం.వెంకటమ్మ, పి.వెంకాయమ్మ, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

భద్రాచలంటౌన్: పట్టణంలోని ఈశ్వరమ్మ గుట్ట అంగన్‌వాడీ కేంద్రంలో బుధవారం పోషక మాసోత్సవాల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్రానికి వచ్చే పిల్లల తల్లులతో పాటు గర్భిణులు, బాలింతలకు పోషకాహార విలువలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ భద్రాచలం సూపర్‌వైజర్ మాణిక్యమ్మ మాట్లాడారు. అంగాన్‌వాడీ టీచర్స్ విజయలక్ష్మి, రాజేశ్వరీ, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికాభివృద్ధే బీఆర్ఎస్ ధ్యేయం

అన్నపురెడ్డిపల్లి: మహిళల ఆర్థికాభివృద్ధే బీఆర్ఎస్ ప్రభుత్వ ధ్యేయమని స్థానిక ఎమ్మెల్యే మెచ్చానాగేశ్వరరావు అన్నారు. మండల కేంద్రంలో ఐకేపీ కార్యాలయం వద్ద ఆ సంస్థ ఆధ్వర్యంలో అద్దెకు అందించే వ్యవసాయ పరికరాలను బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. తొలిత ఎమ్మెల్యే మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. స్థానిక ఎస్సై షాహీన ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు చేపట్టారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ భారతలాలమ్మ, ఎంపీపీ సున్నం లలిత, బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు, గుంపెన సొసైటీ చైర్మన్ బోయినపల్లి సుధాకర్, వైస్ఎంపీపీ మామిళ్లపల్లి రామారావు, ఎంపీడీఓ అన్నపూర్ణ, ఏపీఎం రాంభద్రయ్య, నాయకులు పెద్దలక్ష్మణరావు, కొత్తూరి వెంకటేశ్వరరావు, పుచ్చకాయల నర్సారెడ్డి, మాదవరెడ్డి, వీరబోయిన వెంకటేశ్వర్లు, చల్లా రాంబాబు, ఐకేపీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ములకలపల్లి: డీఆర్‌డీఏ (సెర్ప్) అంకిత మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో మలకలపల్లికి చెందిన తులసీ గ్రూపు సభ్యురాలకు టైలరింగ్ యూనిట్, మూకమామిడికి చెంది రోజా గ్రూపుకు కూరగాయాల పెంపకానికి రుణాలు మంజూరవగా.. బుధవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు ఆయా యూనిట్లను ప్రారంభించారు. అనంతరం ఎస్‌హెచ్‌జీ సభ్యురాళ్లు ఎమ్మెల్యేను దుశ్శాలువతో సత్కరించారు. కాగా ప్రభుత్వ లెక్చరర్ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ లెక్చరర్లు ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు. స్థానిక సర్పంచ్ బీబినేని వీరభద్రం, టీఆర్ఎస్ మండల అద్యక్షుడు మోరంపూడి అప్పారావు, ఏపీఎం రవికుమార్, ఎంపీటీసీలు శనగపాటి మెహరమణి, తాటి తులసి, పీఏసీఎస్ డైరెక్టర్ చీకటి ప్రకాశ్, పువ్వాల మంగపతి, పుష్పాల చందర్‌రావు తదితరులు పాల్గొన్నారు.



అన్నపురెడ్డిపల్లి: ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు, నాయకులు

ప్రత్యేక కోర్టు నిర్వహణ



ప్రత్యేక లోక్ అదాలత్ నిర్వహిస్తున్న ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి రామారావు

దమ్మపేట: జిల్లా న్యాయసేవల అథారిటీ, లోక్ అదాలత్ వారి ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఒక్క రోజు ప్రత్యేక కోర్టును నిర్వహించారు. మంగళవారం మండల కేంద్రంలో కోర్టును ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జీ బత్తుల రామరావు నిర్వహించారు. జిల్లా కేంద్రానికి సుదూరంగా ఉన్న దమ్మపేట, అశ్వారావుపేట మండల ప్రజల సౌలభ్యం కోసం, పోలీసుల విజ్ఞప్తి మేరకు ఈ ఒక్క రోజు కోర్టు సేవలను అందిస్తున్నామని జడ్జీ తెలిపారు. ఈ కోర్టులో డ్రంకెన్ డ్రైవ్‌లో పట్టుబడిన వారికి, పీటీ కేసులకు చెందిన పలువురికి జరిమానా విధించారు. కోర్టు సేవల అనంతరం దమ్మపేట గ్రామంలో మరమ్మత్తుల దశలో ఉన్న కోర్టు భవనమును పరిశీలించిన జడ్జీ సంతృప్తి వ్యక్తం చేశారు. నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. కార్యక్రమంలో కోర్టు సూపరింటెండెంట్ రామిశెట్టి రమేష్, జెడ్పీటీసీ సభ్యులు పైడి వెంకటేశ్వరరావు, రాజేంద్ర ప్రసాద్, ఉపసర్పంచ్ దారా యుగంధర్, న్యాయవాదులు లక్కినేని నరేంద్ర, గొంది మురళి, గొంది సంధ్య, గద్దల అప్పారావు, హర్షిత తదితరులు పాల్గొన్నారు.

సర్వే చేయించండి

చర్ల: దుమ్ముగూడెం మండలంలోని ఆత్మారామచంద్రస్వామి వారి దేవస్థానానికి సంబంధించి కొత్తూరు గ్రామ రెవెన్యూ పరిధిలోని భూమి ఆక్రమణకు గురైందని, దీనిని సర్వే నిర్వహించి దేవస్థానానికి అప్పగించాలని కోరుతూ ఆలయ కమిటీ సభ్యులు బుధవారం దుమ్ముగూడెం తహసీల్దార్‌కు వినతిపత్రాన్ని అందజేశారు.

ఆర్థిక సాయం

భద్రాచలంటౌన్: భద్రాచలం పట్టణంలో గ్రీన్ భద్రాద్రి నిర్వహిస్తున్న మొక్కలు నాటే కార్యక్రమానికి డాక్టర్ గోళ్ల భూపతిరావు బుధవారం రూ.5 వేల ఆర్థిక సహాయం అందజేశారు. బెల్లంకొండ రాంబాబు, సంపత్, సుబ్రహ్మణ్యం, సూర్యనారాయణ, తిరుమలరావు తదితరులు పాల్గొన్నారు.

గుండాల: రెండు వారాల క్రితం మోటర్ సైకిల్ ప్రమాదంతో చికిత్స పొందుతూ మృతి చెందిన పంచాయతీ వర్కర్ ఈసం గోపయ్య కుటుంబానికి గుండాల పోలీసులు తమ వంతుగా రెండు సంచులు బియ్యం, రూ.3వేలు సహాయంగా అందించారు. గతంలో కూడా స్థానిక పోలీలు ప్రమాదంలో గాయాలపాలైన కుటుంబానికి ఆర్థిక సాయం అందించారు. కార్యక్రమంలో గుండాల సీఐ ఎల్.రవీందర్, గుండాల ఎస్సై కిన్నెర రాజశేఖర్, గుండాల ఉపసర్పంచ్ ఉపేందర్, ఆజాద్, నిట్ట అనిల్, పంచాయతీ వర్కర్ విజయరాజు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి వితరణ

అశ్వాపురం: మండల పరిధిలోని మొండికుంట గ్రామానికి చెందిన సీనియర్ భవన నిర్మాణ కార్మికుడు పురమ మల్లేష్ బుధవారం అనారోగ్యంతో మృతి చెందాడు. సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కమటం వెంకటేశ్వరరావు మల్లేష్ మృతదేహానికి నివాళులు అర్పించి మృతుడి కుటుంబానికి మొండికుంట భవన నిర్మాణ కార్మికుల సంఘం ఆధ్వర్యంలో రూ.5 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం గౌరవ అధ్యక్షుడు చుంచు వీరాలు, అధ్యక్షుడు సర్వ కృష్ణ, నాయకులు పసుల ప్రభాకర్, చుంచు కొమరయ్య, దారపు శ్రీను, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

నిత్యావసరాల పంపిణీ

భద్రాచలంటౌన్: భద్రాచలం గోదావరి స్నాన ఘట్టాల వద్ద పూజాధికాలు నిర్వహించే పురోహితులకు ఓ భక్తుడు బుధవారం నిత్యవసర వస్తువులను పంపిణీ చేశాడు. ఖమ్మం పట్టణానికి చెందిన బండి జగ్గయ్య సుమారు 50 మందికి బియ్యం, పప్పు, మంచి నూనె, చింతపండుతో పాటు కిరాణా సామగ్రి ఉన్న కిట్‌తో పాటు రూ.100 అందజేశాడు. అనంతరం పారిశుద్ధ్య కార్మికులకు సైతం ఆర్థిక సహాయం అందించారు. కరకట్ట పురోహితులు, పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

క్రీడాకారుడికి అభినందన

భద్రాచలంటౌన్: జాతీయ స్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీల్లో బంగారు పతకాలు సాధించిన పట్టణంలోని సీటీ స్టైల్ జిమ్ క్రీడాకారుడు గాలి రామ్మోహన్‌రావును భద్రాచలం ఏఎస్పీ పరితోష్ పంకజ్ బుధవారం అభినందించారు. గత నెలలో ఏపీలోని విజయనగరం జిల్లా రాజాంలో జరిగిన జాతీయ స్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలలో రామ్మోహన్‌రావు బంగారు పతాకం సాధించారు. ఈ సందర్భంగా ఏఎస్పీ మాట్లాడుతూ.. అంతర్జాతీయ స్థాయిలో సత్తచాటి భద్రాద్రికి పేరు తీసుకురావాలని అన్నారు. కార్యక్రమంలో జిమ్ కోచ్ రామిరెడ్డి, మహంతి వెంకటకృష్ణ పాల్గొన్నారు.

ధ్రువీకరణ పత్రాలు ఇవ్వాలి

అశ్వాపురం: మున్నూరుకాపు సంఘం మండల అధ్యక్షుడు కమటం వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో సంఘం నాయకులు తహసీల్దార్ కార్యాలయంలో బుధవారం తహసీల్దార్ రమాదేవికి వినతిపత్రం అందజేశారు. ఎటువంటి షరతులు లేకుండా మున్నూరుకాపులకు కుల ధ్రువీకరణపత్రాలు అర్హులందరిరీ ఇవ్వాలని తహసీల్దార్‌కు విన్నవించారు. యువజన సంఘం అధ్యక్షుడు పర్వత నరేష్, నాయకులు పాల్గొన్నారు.

నియోజకవర్గానికి రూ.45కోట్లు మంజూరు

అశ్వారావుపేటరూరల్: నియోజకవర్గంలోని అశ్వారావుపేట, దమ్మపేట, చంద్రుగొండ, ములకలపల్లి మండలాల్లోని పలు గ్రామాలకు ఐటీడీఏ ద్వారా బీటీ రహదారులు, హైలెవల్ వంతెన నిర్మాణాలకు నిధులు మంజూరైనట్లు స్థానిక ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ నాలుగు మండలాల్లో బీటీ రోడ్లు, వంతెన నిర్మాణానికి సుమారు మొత్తం రూ.45కోట్లు కేటాయించినట్లు తెలిపారు. ఈ నిధులతో అశ్వారావుపేట మండలంలోని మల్లాయిగూడెం నుంచి జగన్నాథపురం, నందిపాడు నుంచి కొమరంవారి గుంపు, దిబ్బగూడెం నుంచి తాటి నాగులగుంపు, మల్లాయిగూడెం (ఆర్అండ్‌బీ రోడ్డు) నుంచి భీల్లుడుగూడెం వరకు, అశ్వారావుపేటలోని నందమూరినగర్, పేటమాలపల్లికి బీటీ రోడ్డు వేయనున్నట్లు తెలిపారు. దమ్మపేట మండలంలోని మందలపల్లి–గాంధీనగర్ హైవే, మందలపల్లి నుంచి సబ్ స్టేషన్ వరకు, నాచారం నుంచి నరసింహాస్వామి ఆలయం, మల్లారం నుంచి పీఆర్ రోడ్డు, గుత్తవారిగూడెం నుంచి గంగులగూడెం, చిల్లగుంపు నుంచి లింగిరెడ్డిపల్లి, బాలరాజుగూడెం నుంచి ఆర్అండ్‌బీ, లంక నుంచి ఆర్అండ్‌బీ రోడ్డు, ములకలపల్లి మండలంలోని మంగపేట నుంచి రామానుపురం, కొత్త జిన్నెలగూడెం నుంచి రాచన్నపేట, చౌటిగూడెం నుంచి రింగిరెడ్డిపల్లి, జగన్నాథపురం నుంచి రేగులకుంట, కొమ్ముగూడెం నుంచి అల్లిగుంపు వరకు రోడ్లు వేయనున్నారు. తాళ్లపాయి, కుమ్మరిపాడు, ముత్యాలంపాడు గ్రామాలకు బీటీ రోడ్డుతోపాటు హైలెవల్ వంతెనలు నిర్మించనున్నారు. చంద్రుగొండ మండలంలోని పాకలగూడెం నుంచి నల్లబండ్లబోడు వరకు బీటీ రోడ్డుకు నిధులు కేటాయించనున్నారు. ఈ మేరకు ఎమ్మెల్యే వివరాలు వెల్లడించారు.

ఆడబిడ్డలకు వరంలా 'కల్యాణలక్ష్మి'

మణుగూరురూరల్: పేదింటి ఆడబిడ్డలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకం వరంలా మారిందని పినపాక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ రేగా కాంతారావు అన్నారు. మణుగూరు తహసీల్దార్ కార్యాలయంలో ప్రభుత్వం నుంచి మంజూరైన సుమారు రూ.40లక్షల విలువైన కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే రేగా కాంతారావు బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో మణుగూరు జెడ్పీటీసీ పోశం నరసింహారావు, సొసైటీ చైర్మన్ కుర్రి నాగేశ్వరరావు, సర్పంచ్‌లు బొగ్గం రజిత, కొమరం జంపేశ్వరి, ఏనిక ప్రసాద్, బచ్చల భారతి, ఎంపీటీసీ గుడిపూడి కోటేశ్వరరావు, రైతు సమన్వయ సమితి కోఆర్డినేటర్ వెంకట్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు ముత్యంబాబు, అడపా అప్పారావు, బొలిశెట్టి నవీన్, ముద్దంగుల కృష్ణ, యాదగిరిగౌడ్, వట్టం రాంబాబు, శ్రీనివాస్, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.



చెక్కు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే రేగా కాంతారావు

పూర్తయిన మరమ్మతులు



మూకమామిడి ప్రాజెక్టు కాలువ తూము వద్ద మరమ్మతులు చేస్తున్న నిపుణులు

సాక్షి ఎఫెక్ట్..

ములకలపల్లి: మండలపరిధిలోని మధ్యతరహా నీటి పారుదల జలాశయం మూకమామిడి ప్రాజెక్టుకు తూముగేటు మరమ్మతులు పూర్తయ్యాయి. ఈ ప్రాజెక్ట్ కుడికాలువ తూముగేటు 18 అడుగుల నీటితోతులో స్ట్రక్ అయింది. గేటు పైకిరాకపోవడంతో కాలువపరిధిలోని ఆయకట్టు భూములకు సాగునీరు అందలేదు. ఈ ఘటనపై 'మూకమామిడి ప్రాజెక్టుకు సుస్తీ' శీర్షికన సాక్షిలో కథనం ప్రచురితమై విషయం విదితమే. సమస్యను గుర్తించిన నీటిపారుదల శాఖ అధికారులు ముంబై, వైజాగ్‌లకు చెందిన నిపుణుల బృందంతో మరమ్మతులు చేయించారు. ఏఈ గపూర్‌పాషా పర్యవేణలో నీటిలోపల తూము గేటుకు మరమ్మతులు చేపట్టి, సమస్యను పరిష్కరించారు. దీంతో బుధవారం కుడికాలువలో సాగునీరు పారగా.. ఆయకట్టు రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

గడపగడపకూ బీఆర్ఎస్ ప్రచారం

బూర్గంపాడు: ప్రభుత్వ విప్ రేగా కాంతారావు ఆదేశానుసారం బీఆర్ఎస్ శ్రేణులు పల్లెప్రగతి బాట కార్యక్రమం చేపట్టాయి. బీఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు పల్లె ప్రగతిబాట కార్యక్రమంలో భాగంగా బుధవారం గ్రామాల్లో ఇంటింటా ప్రచారం చేశారు. ముసలిమడుగు, కృష్ణసాగర్ గ్రామపంచాయతీల్లో ప్రభుత్వ పథకాలను వివరించారు. జెడ్పీటీసీ సభ్యురాలు కామిరెడ్డి శ్రీలత పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ బిక్కసాని శ్రీనివాసరావు,సర్పంచ్ కొడిమె వెంకటేశ్వర్లు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గోపిరెడ్డి రమణారెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జలగం జగదీష్, పొడియం నరేందర్, కొనకంచి శ్రీనివాస్, బాలి శ్రీహరి, సోము లక్ష్మీచైతన్యరెడ్డి, చుక్కపల్లి బాలాజీ, సాయిబాబా పాల్గొన్నారు.

అశ్వాపురం: బీఆర్ఎస్ నాయకులు మనుబోతులగూడెం గ్రామంలో బుధవారం గడప గడపకు బీఆర్ఎస్ కార్యక్రమం నిర్వహించారు. రేగా కాంతారావును గెలిపించాలని కోరారు. మండల పరిధిలోని మారుమూల గిరిజన గ్రామమైన మనుబోతులగూడెం గిరిజన గ్రామానికి ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు చొరవతోనే బీటీ రోడ్డుకు రూ.10 కోట్లు మంజూరయ్యాయని బీఆర్ఎస్ పార్టీ ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు ఎన్నా అశోక్‌కుమార్ అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ ఏనిక స్వరూప, నాయకులు ఏనిక శివాజీ, సంగీతరావు, కాలువ సంసోన్, మేకల భాస్కర్, వల్లెపోగు రాము, రాజు, గౌతమ్, వెంకటేశ్వర్లు, పృథ్వీ తదితరులు పాల్గొన్నారు.

మణుగూరురూరల్: మణుగూరు మున్సిపాలిటీ పరిధి అన్నారం గ్రామంలో బుధవారం ప్రభుత్వ పథకాలు, నియోజకవర్గ అభివృద్ధిపై బీఆర్ఎస్ నాయకులు కరపత్రాలు పంపిణీ చేస్తూ ప్రచారం నిర్వహించారు. అనంతరం గ్రామస్తులతో జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిగా హజరైన జెడ్పీటీసీ పోశం నరసింహారావు మాట్లాడారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షులు ముత్యంబాబు, సొసైటీ చైర్మన్ కుర్రి నాగేశ్వరరావు, నాయకులు కత్తి రాము, మేడ నాగేశ్వరరావు, వేర్పుల సురేష్, ఉద్దండు, శేషగిరిరావు, మధు, శివయ్య, నరసింహరావు పాల్గొన్నారు.

పామాయిల్ తోటల పరిశీలన

ములకలపల్లి: మండలపరిధిలోని తిమ్మంపేట ప్రాథమిక పాఠశాల విద్యార్థులు బుధవారం పామాయిల్ తోటలను పరిశీలించి, వివరాలు తెలుకున్నారు. హెచ్‌ఎం శంకర్‌తోపాటు, ఉపాధ్యాయులు, విద్యార్థుల బృందం గ్రామశివారులో సాగుస్తున్న ఆయిల్ పాం తోటలను క్షేత్రస్థాయిలో సందర్శించారు. పంట సాగు, దిగుబడి, ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ తదితర వివరాలను గ్రామపెద్ద, రైతు తాండ్ర ప్రభాకర్‌రావు చిన్నారులకు వివరించారు.



పామాయిల్ తోటలను పరిశీలిస్తున్న విద్యార్థులు

సాదాసీదాగా సర్వసభ్య సమావేశం

దమ్మపేట: మండల కేంద్రంలో ప్రజాప్రతినిధుల సర్వసభ్య సమావేశం సాదాసీదాగా జరిగింది. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన సర్వసభ్య సమావేశానికి అధ్యక్షత వహించిన ఎంపీపీ సోయం ప్రసాద్ మాట్లాడుతూ.. వర్షాకాలం సీజన్‌ను దృష్ట్యా గ్రామాల్లో పరిసరాల పరిశుభ్రత, పారిశుద్ధ్యం సమర్థవంతంగా నిర్వహించాలని గ్రామ పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. పోడు పట్టాలు ఇంకను కొంతమంది గిరిజనులకు అందలేదని ఫారెస్టు అధికారిని, ప్రజా ప్రతినిధి ప్రశ్నించగా, వివరాలను ఉన్నత అధికారులకు అందజేశామని తెలిపారు. పలు ప్రజా సమస్యలపై అధికారులను ప్రజాప్రతినిధులు ప్రశ్నించారు. అనంతరం మండలంలో జరుగుతున్న పలు అభివృద్ధి పనుల గూర్చి అధికారులు సమగ్రంగా వివరించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యులు పైడి వెంకటేశ్వరరావు, ఎంపీడీఓ నాగేశ్వరరావు, వైస్ ఎంపీపీ దారా మల్లికార్జునరావు, ప్రభుత్వ డాక్టర్ మణిదీప్, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు

శ్రీకృష్ణాష్టమి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఆయా ఆలయాల్లో ప్రత్యేక పూజా కార్యక్రమాలను జరిపించారు. గోపూజలు, కుంకుమపూజలు, అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు. గ్రామ పురవీధుల్లో శ్రీస్వామి వారి ఊరేగింపు కార్యక్రమాన్ని వైభవంగా జరిపించారు. సాయంత్రం ఉట్టికొట్టు వేడుకలను నిర్వహించగా.. యువత పెద్ద ఎత్తున పోటీ పడ్డరు. ఆలయాల్లో భక్తులకు తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు.

– సాక్షి నెట్‌వర్క్



అన్నపురెడ్డిపల్లి: స్వామివారిని ఊరేగిస్తున్న గ్రామస్తులు



మణుగూరురూరల్: ఉట్టి కొడుతున్న విద్యార్థులు





బూర్గంపాడు: శ్రీకృష్ణుడి వేషధారణలో చిన్నారులు

గ్రామాల్లో వైద్యశిబిరాలు

సీజనల్ వ్యాధులు ప్రబలుతున్న నేపథ్యంలో గ్రామాల్లో ముమ్మరంగా వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నారు. బుధవారం సాధారణ వైద్యులతోపాటు, ఆయుర్వేద డాక్టర్ల ఆధ్వర్యంలో బాధితులకు పరీక్షలు చేసి మందులను ఉచితంగా పంపిణీ చేశారు. జ్వరపీడితుల నుంచి రక్త నమూనాలు సేకరించి పరీక్షకు ల్యాబులకు పంపించారు. ఆపై ప్రజలకు ఆరోగ్యపరమైన పలు సూచనలు అందజేశారు.

– సాక్షి నెట్‌వర్క్



చర్ల: శిబిరంలో ప్రజలను పరీక్షిస్తున్న వైద్యులు



చంద్రుగొండ: తుంగారం వైద్యశిబిరంలో బాధితులను పరీక్షిస్తున్న డాక్టర్ తనుజ



మణుగూరురూరల్: పరీక్షలు చేస్తున్న వైద్యాధికారి శివకుమార్